# అనుబంధపు పాఠాలు

# పాత నిబంధన లేఖనాలు నెరవేర్చబడింది ఎలాగు

ప్రవచనపు నెరవేర్పును గూర్చి మనలో ఎక్కువమంది ఆలోచించినప్పుడు, పాత నిబంధనలోని తేటగా చేయబడిన ప్రవచనాలు వాగ్దానం చేసినట్టే క్రొత్త నిబంధనలో నెరవేర్చబడ్డాయి. ఏదియెలాగున్నా, "నెరవేర్చబడినది" అనే పదం బైబిలులో తరచుగా విశాలమైన భావంతో ఉపయోగించబడింది. నాల్గు విధముల సువార్త అనే తన రచనలో (J. W. McGarvey) పాత నిబంధన లేఖనాలు క్రొత్త నిబంధనలో నాల్గు విధాలుగా నెరవేర్చబడ్డాయని నొక్కి చెప్పాడు. మత్తయి తొలి భాగంలో కన్పించే దానిలో ప్రతి విధానాన్ని అతడు ఉదహరించాడు.[1]

మొదటి విధానాన్ని మనం పైన ఉదహరించాం. అది "నేరైన" నెరవేర్పుగా దాన్ని తలంచవచ్చు. పాత నిబంధనలో తేటగా ప్రవచింపబడినది (ఒకసారి నెరవేర్పుగా) క్రొత్త నిబంధనలో జరిగింది. ఈలాటి ప్రవచనపు నెరవేర్పుకు మత్తయి 2:5, 6 ఉదాహరణగా ఉంది. మెస్సీయ ఎక్కడ జన్మిస్తాడని యెరూషలేములోని మతనాయకులను అడిగినప్పుడు, వారు మికా 5:2ను కోట్ చేశారు.

> బేత్లెహేము ఎఫ్రాతా, యూదావారి కుటుంబములలో నీవు స్వల్పగ్రామమైనను నా కొరకు ఇశ్రాయేలీయులను ఏలబోవువాడు నీలోనుండి వచ్చును; పురాతన కాలము మొదలుకొని శాశ్వతకాలము ఆయన ప్రత్యక్షమగుచుండెను

యేసు బేత్లెహేములో జన్మించినప్పుడు, ఈ ప్రవచనము మొదటిసారిగాను, కడపటి సారిగాను నెరవేర్చబడింది.

పాత నిబంధన లేఖనాలు నెరవేర్చబడిన మరో విధానం: పాత నిబంధన మాటలలోను సంఘటనలోను ముందుగా చిత్రింపబడినవి ముఖ్యమైన క్రొత్త నిబంధన సంఘటనల ద్వారా నెరవేర్చబడ్డాయి. మత్తయి 2:15 ఈ విధమైన నెరవేర్పు ఉదహరిస్తుంది. హేరోదు మరణంవరకు యోసేపు ఐగుప్తులో నిలిచియున్నాడు. మనం అక్కడ యిలా చదువుతాం: "... ఐగుప్తులోనుండి నా కుమారుని పిలిచితిని అని ప్రవక్తద్వారా ప్రభువు సెలవిచ్చిన మాటలు నెరవేర్చబడునట్లు హేరోదు మరణమువరకు అక్కడ ఉండెను" ఈ లేఖన భాగం హోషేయ 11:1నుండి కోట్ చేయబడింది. అక్కడ ఇశ్రాయేలు ఐగుప్తు బానిసత్వం నుండి వెలుపలికి వచ్చేదాన్ని గూర్చి తెలుపబడింది. "ఇశ్రాయేలు బాలుడైయుండగా నేను అతనియెడల ప్రేమకలిగి నా కుమారుని ఐగుప్తునుండి పిలిచితిని" (హోషేయ 11:1). శిశువైన యేసును దేవుడు కాపాడుననే విషయం ఇశ్రాయేలును విడిపించిన దానియందు ముందుగా చిత్రింపబడినది.

యిర్మీయా 31:15 నుండి కోట్ చేయబడిన మత్తయి 2:18 రెండవ రకమైన నెరవేర్పుకు ఉదాహరణగా ఉంది. బబులోను చెర విపత్తువలన కలిగించబడిన దుఃఖాన్ని ఆ పాతనిబంధన లేఖన భాగము చిత్రిస్తుంది. క్రొత్తగా జన్మించిన శిశువులను నశింపచేయాలని హేరోదు శిశువధ గావించినప్పుడు, బేత్లెహేము ప్రాంతంలో కలిగిన విలాపము చిత్రంగా ప్రవక్త మాటలకు తగినట్టుగా ఉన్నాయి.

మూడవ విధానంలో పాత నిబంధన సంఘటన దానికి తగిన దానికంటె హెచ్చింపబడిన భాషలో వర్ణింపబడుతుంది. క్రొత్త నిబంధనలో ఎక్కువగా తగ్గిపోయిన సంభవానికి ఆ ఉన్నతమైన భాష వర్తింపజేయబడుతుంది. మత్తయి 1:22, 23 ఈ విధానానికి తగినట్టుగా ఉంది:

> ఇదిగో కన్యక గర్భవతియై కుమారుని కనును. ఆయనకు ఇమ్మానుయేలను పేరు పెట్టుదురు అని ప్రభువు తన ప్రవక్తద్వారా పలికిన మాట నెరవేరునట్లు ఇదంతయు జరిగెను. ఇమ్మానుయేలను పేరునకు భాషాంతరమున దేవుడు మనకు తోడని అర్థము.

యెషయా 7:1–16ను పరికించి చూడు. విడుదలను గూర్చి ఆహాజుకు చేయబడిన వాగ్దానపు గురుతులోని భాగంగా అది ఆదిలో యివ్వబడినట్టు నీవు చూస్తావు. ఆ వాగ్దానము పాక్షికంగా ఆహాజు దినాల్లో నెరవేర్చబడింది. కాని దాని కడాపటి నెరవేర్పు యేసు జన్మయందు జరిగినట్టు దైవప్రేరేపణవలన మత్తయి చెప్పుతున్నాడు.

చివరిగా, “ప్రవచనం” అనేది కొన్ని సార్లు ప్రత్యేకమైన లేఖన భాగంలో కాకుండ, పాతనిబంధన యొక్క సాధారణమైన ఉపదేశంలోనిది, క్రొత్త నిబంధన సంఘటనలో ఫలించినట్టు కనుగొన గలం. మత్తయి 2:23 ఈ కోవకు చెందింది. యోసేపు యేసును నజరేతు పట్టణానికి తీసికొని పోయాడు: “ఆయన నజరేయుడనబడునని ప్రవక్తలు చెప్పినమాట నెరవేరునట్లు (ఈలాగు జరిగెను).” పాత నిబంధన గుండా వెదకితే, “ఆయన నజరేయుడని పిలువబడును” అని చెప్పే లేఖన భాగం దొరుకుతుంది. దీనికి కీలకమైనది “ప్రవక్తలు” (బహువచనం) అనే మాటలో కన్పిస్తుంది. ఇది ప్రత్యేకించి ఒక ప్రవక్తవలన చెప్పబడింది కాదు; కాని అనేక మంది ప్రవక్తల ఉపదేశంలో ప్రతిబింబించేదిగా ఉంది. యేసు నజరేయుడని పిలువబడడానికిని, పాత నిబంధన ప్రవచనం యొక్క సాధారణ రీతికిని ఏమి సంబంధముంది? క్రొత్త నిబంధన కాలంలో నజరేతు అనేది ఒక తృణీకరింపబడిన పట్టణం (యోహాను 1:46); మరియు క్రీస్తు తృణీకరింపబడి విసర్జింపబడాలి (కీర్తన. 22:6–8; 69:8, 20, 21; యెషయా 49:7; 53:2, 5, 8; దానియేలు 9:26[2]) మరో విధంగా చెప్పాలంటే, మత్తయి 2:23లోని “నజరేయుడు” అనే దాన్ని “తృణీకరింపబడినవాడు” అని చదువవచ్చు.

ఈ నాలుగు విధానాల్లోని కొన్ని “నెరవేర్పు” అనే ఎరుకైన నిర్వచనంతో సరిగా ఉండకపోవచ్చు. అయినా, మత్తయి ఎవరికి ఈ సమాచారాన్ని కొనిపోయాడో, ఆ యూదులకు చట్టబద్ధమైన నెరవేర్పులుగా ఉంటాయని మనం గ్రహించవలసియుంటుంది.

“నెరవేర్చబడింది”[3] అనే పదం పాత నిబంధన రిఫరెన్స్ – క్రొత్త నిబంధనలో పూర్తిగా నింపబడిందనే అర్థాన్ని స్ఫురింపజేస్తుంది.

## నోట్సు

పాత నిబంధన ప్రవచనాలను నెరవేరినవిగా క్రొత్త నిబంధన లేఖకులు ఎలా బయలుపరచుతున్నారో మనం చర్చిస్తున్న సంగతి గుర్తుంచుకోవాలి. నీవు నేను దైవ ప్రేరేపితులమైన ఉపదేశకులం కాము గనుక, "ఇది ఈ ప్రవచనపు లేక ఆ ప్రవచనపు నెరవేర్పు" అని చెప్పే హక్కు మనకు లేదు. బైబిలు చెప్పినప్పుడు మాత్రమే ఈ సంఘటన ఫలాని పాత నిబంధన ప్రవచనపు నెరవేర్పని మనకు తెలిసే అవకాశముంటుంది.

నీకు ఈ సమాచారం అవసరమై ఉండవచ్చు. ఆయా సందర్భంలో ఈ ప్రవచనం లేక ఆ ప్రవచనం ఎలా నెరవేర్చబడిందనే ప్రశ్న వచ్చినప్పుడు యిది సహాయపడుతుంది. ఇది పెద్దగా అందరికి ఉపయోగపడేది కాకపోవచ్చు.

---

సూచనలు

[1]J. W. McGarvey and Philip Y. Pendleton, *The Fourfold Gospel or A Harmony of the Four Gospels* (Cincinnati: Standard Publishing Foundation Co., 1914), 25, 51-55. [2]ఈ జాబితాకు కొన్ని సార్లు యెషయా 11:1 చేర్చబడుతుంది. యెషయా 11:1లోని "చిగురు" అనే దాని హల్లులతో "నజరేయుడు" అనే పదం కట్టబడుతుంది. [3]"నెరవేర్చు" అని తర్జుమా చేయబడిన గ్రీకు పదానికి మూలం "నింపు" అనేది.

## మనము తనిఖీ చేయగల క్రొత్త నిబంధన ప్రవచనాలు

| ప్రవచనము | ప్రవచింపబడింది | నెరవేరింది |
|---|---|---|
| యేసు గొప్పవాడై దేవుని కుమారుడనబడునది ఒక దూత తెలిపాడు. | లూకా 1:32-35 | యేసు ఒక కుగ్రామంలో పేదరాలికి జన్మించినా, ఆయన ఘనుడై దేవుని కుమారుడుగా అనేకులకు తెలుసు. |
| అన్ని తరములవారు నన్ను ధన్యురాలని అందురని మరియ అన్నది. | లూకా 1:48 | మరియ యింకను ధన్యురాలుగానే పిలువబడుతుంది. |
| జీవమార్గంలో నడిచేవారు కొందరేయని ప్రభువు తెలిపాడు. | మత్తయి 7:13, 14 | నిజమైన విశ్వాసులు కొద్ది మందిగానే కొనసాగుతున్నారు. |
| తాను సొలొమోనుకంటె గొప్పవాడనని యేసు ముందుగా చెప్పాడు. | మత్తయి 12:42 | ఇది నిజమని చరిత్ర రుజువు చేస్తుంది. |
| తన సంఘము ఎదుట పాతాళ ద్వారములు నిలువనేరవని ప్రభువు చెప్పాడు. | మత్తయి 16:18 | ఆయన సంఘం యింకను నిలిచి యుంది. |
| సువార్త ఎక్కడ ప్రకటింపబడుతుందో తనకు అత్తరు పూసిన స్త్రీ ప్రస్తావించ బడుతుందని ప్రభువు పలికారు. | మత్తయి 26:13 | సువార్త ప్రకటింపబడినచోట ఆమె యింకను ప్రస్తావింపబడుతూనే ఉంది. |
| ఆయన మాట ఎన్నడు గతించిపోదని యేసు చెప్పాడు. | మత్తయి 24:35 | ఆయన వాక్యం తరములలో గుండా దూసికొనిపోతూనే ఉంది. |
| సమస్త జనములలో సువార్త ప్రకటింపబడుతుందని యేసు చెప్పాడు. | మార్కు 13:10; లూకా 24:47 | అది సమస్త జనములలో ప్రకటింప బడుతునే ఉంది. |
| సమస్త జనములలోని ప్రజలను తనవైపు ఆకర్షించుకొంటానని యేసు చెప్పాడు. | యోహాను 12:32 | సమస్త జనములలో నుండి జనులు ఆయన వైపు ఆకర్షింపబడుతునే ఉన్నారు. |

Owen Olbricht

# మరియ పై ప్రసంగం

## పరిచయం

కథోలిక్ సంఘం మరియపై అత్యధికమైన ప్రాధాన్యతను చూపుతుంది. ప్రొటెస్టాంట్ మతశాఖలు ఆమెకు తగినంత ప్రాముఖ్యతను యివ్వరు. మరియ ఆరాధింపబడాలని లేఖనాలు చెప్పవు. కాని ఆమె తప్పక గౌరవానికి పాత్రురాలే. మన ప్రభువునకు తల్లిగా ఉండడానికి స్త్రీ జాతియంతటిలో దేవుడు కోరుకున్నాడు గదా? మరియను గూర్చి క్రీస్తు సంఘం అనుకూలంగాను, ప్రతికూలంగాను ప్రకటించాలి, ఉపదేశించాలి.

నేను ఈ వరుస పాఠాలకొరకు పరిశోధన జరుపక ముందు, మరియను గూర్చి బైబిలు సమాచారం ఎంత తక్కువగా ఉందో ఆలోచించ లేదు. ప్రభువైన యేసు జననము, బాల్యము కాకుండా, సువార్త రచనల్లో ఆమె కొన్ని సార్లు మాత్రమే ప్రస్తావించబడింది (యోహాను 2:1–12; మత్తయి 12:46–50; [ మార్కు 3:21, 31–35; లూకా 8:20, 21లను కూడా చూడు]; మత్తయి 13:55 [మార్కు 6:3; యోహాను 6:42 లను కూడా చూడు]; యోహాను 19:25–27). కార్యగ్రంథారంభంలో ఒకసారే (అపొ. 1:14), పత్రికలలో ఆమె ప్రస్తావించబడనే లేదు.[1] ఆమెను గూర్చి మనకు తెలిసినదానిలో ఎక్కువ భాగం లూకా 1నుండి తెలుసుకుంటాం. అయినా, అనేకమైన ప్రసంగాలకు, పాఠాలకు సరిపోయినంతకంటె ఎక్కువ సమాచారం మనకు ఉంది. ఈ క్రింది నోట్సు మరియు ప్రసంగం పలు రకాలైన ఆలోచనలను, భావాలను యిస్తాయి.

### "నా ప్రభువు తల్లి"

మరియను ఎలా సందర్శించాలి అనే విషయంలో నేను తంటాలు పడుతూ, చివరికి ఆమె జీవితమంతటిని సర్వే చేయాలనే తీర్మానానికి వచ్చాను: (1) మరియ, ఎన్నికైంది (ప్రభువుకు తల్లిగా ఉండడానికి ఎన్నుకోబడింది); (2) మరియ, ఆదరించునది (ప్రభువును పెంచడానికి బాధ్యత వహించింది); (3) మరియ, వెదకునది (ఎల్లప్పుడు తన కుమారుని గూర్చిన శ్రద్ధ కలది); (4) మరియ, దుఃఖించునది. (సిలువ వద్ద); (5) మరియ, రక్షింపబడినది (యెరూషలేము లోని శిష్యులతో కూడ).

### ఆమెను "ధన్యురాలందురు"

పరిచయ భాగంలోనే మరియ మీద ఒక ప్రసంగం – మరియను మనం ఎందుకు "ధన్యురాలని" అంటాం. లూకా 1లో ఆమెను గూర్చి ఏమి చెప్పిందో దానిమీద దృష్టి నిలుపవచ్చు. క్రీస్తు జీవితం క్రమంలో మరియను గూర్చి చెప్పిన దాన్ని నీవు వివరించవచ్చు.

ఆమెను గూర్చి లేఖనాలు ఏమి చెప్పాయో చర్చించే ముందు, మరియను గూర్చి

ఉన్న తప్పు అభిప్రాయాలను తొలగించాలి. అలా చేయడానికి ఈ క్రింది పద్ధతిని నీవు అనుసరించవచ్చు.

---

# నిజమైన మరియ

భూమిమీద జీవించిన ప్రత్యేకమైన వారందరిలో, యేసు తల్లియైన మరియ ఒకతె. లూకా 1:48 ప్రకారం, ఆమె దేవునిచే ఆశీర్వదింపబడినదని ప్రతి తరమువారు గుర్తించాలి. కాని అలా జరగడం లేదు. అయితే అలాటి లోపము మన పతనంవల్ల తీరవచ్చు. ఏదియేలాగున్నా, దేవుడు మరియను ఎందుకు ఏర్పరచుకున్నాడో మనం గ్రహించే ముందు, "మనం ఏ మరియను గూర్చి మాట్లాడుతున్నాము?" అని ప్రశ్నించుకోవాలి.

కొన్ని సంవత్సరాల క్రిందట, "సత్యం చెప్పాలంటే" అనే T.V. ప్రోగ్రాంUSలో వచ్చింది. ప్రతి ప్రోగ్రాంలోను ముగ్గురు వ్యక్తులు – విశేషమైన కార్యాన్ని చేసిన వ్యక్తి ఒక్కడే అని ఆ ముగ్గురు చెప్పుకుంటారు. నియమితులైన సభ్యులు ఆ ముగ్గురుని ప్రశ్నించిన మీదట ఎవరు సత్యం చెప్పుతున్నారో ఊహించుతారు. ప్రోగ్రాం అంతంలో "నిజమైన మనిషి [అతని పేరు చెప్పుతూ ] లేచి నిలుబడాలి?" అని ప్రకటిస్తాడు.

ఆ ప్రదర్శనలోని ఉదాహరణను ఉపయోగించడానికి, మరియ అని చెప్పుకొనే ముగ్గురు స్త్రీలు ప్రశ్నించేవారిని ఎదుర్కొనవలసి వస్తుంది. మొదటి స్త్రీ లేచి నిలిచింది: దంతపు చర్మం, సొగసుగా తీర్చిదిద్దిన జుట్టు, రాజ లాంఛనపు దుస్తులు ధరించి ఉంది. ఆమె తలపైన చక్రాకారంలో ఉన్న మహిమ, ఆమె దీవించడానికి తన కుడి చేతిని ఎత్తింది. "నేను మరియను" "మరియు నేను యేసు తల్లిని" అని ధైర్యంగా చెప్పింది. మత సంబంధమైన చిత్ర లేఖనంలో ప్రదర్శింపబడే మరియ ఈమెయే. ఈ మేరీని (మరియను) అనేకులు దర్శనంలో చూచామని చెప్పుతారు. మన పేనల్‌లోని ఎక్కువ భాగం – మత ప్రపంచంలో చెప్పుకోదగినంత మంది జనం –"ఆమెయే, ఆమెయే మరియ!" అని కేకలు వేస్తారు.

తరువాత రెండవ స్త్రీ లేచి నిలుస్తుంది. ముసుగుతో చుట్టుకున్న చిన్న, నీడవంటి ఆకారంతో నిలుస్తుంది. ఆమె మాట్లాడేటప్పుడు, ఆమె స్వరం మృదువుగా ఉంది, వినడానికి మనం శ్రమపడాలి; "నేను మరియను, యేసు తల్లిని అని ఆమె అంది." ఈమె "బైబిలు మేరి" అని కొందరు పట్టుపడతారు. కనీసం, యిలాటి మరియనే మనలో కొందరు ఎరిగినది.

చివరిగా, మూడవ స్త్రీ లేచి నిలుస్తుంది. ఈమెకు నల్లని చర్మము, నల్లని జుట్టు, నల్లటి పాలస్తీనా యూదులవంటి నల్లటి కండ్లు ఉన్నాయి. ఈమె పాలస్తీనాలోని పల్లెటూరి స్త్రీగా వస్త్రాలు ధరించింది. అయితే ఈమెలో హుందాతనం కనిపిస్తుంది. ఈమెకు గొప్ప సంతోషము, గొప్ప బాధ తెలుసు. "నేను మరియను, నేను యేసు తల్లిని" అని సవినయంగా అంది.

"నిజమైన మరియ నీవు లేచి నిలబడతావా?"

మనము ఆమెను "ధన్యురాలు" అనక ముందు, యింతకు నిజమైన మరియ ఎవరు

అనేది మనం మొదట తేల్చుకోవాలి. మనం అలా చేసిన పిమ్మట, ఆమెను ప్రత్యేకమైన దానిగా చేసింది ఏదో ఆ గుణగణాలను మనం వెదకవచ్చు. మరియపై దీనినీ, తరువాత ప్రసంగాన్నీ ముగించితే, మనమందరం మరియను – నిజంగా అభినందించుతామని నిరీక్షిస్తున్నా – ఆమెను గూర్చి మనుష్యులు ఏమి తలంచారో దానిని బట్టి కాక, ఆమె నిజంగా ఎటువంటిదో దానిని బట్టియే.

ఈ మొదటి పఠనంలో, "నిజమైన మరియను ప్రదర్శించడానికి" నేను ప్రయత్నిస్తాను. ప్రపంచంలోని అనేక ప్రాంతాలలో బహుమానాలు రంగు రంగుల కాగితాలతోను, రిబ్బన్ల తోను చుట్టిపెడతారు. బహుమానాన్ని కనుగొనాలంటే ఆ చుట్టిన దానిని ఊడదీయాలి. (నా మనుమళ్ళు మనుమరాళ్ళు వారి బహుమతులను సంతోషంగా పేపరు విప్పి చూచుకొంటున్న సంగతి కనబడుతుంది). తదుపరి, సాధారణంగా పైన చుట్టిన కాగితాన్ని పారవేస్తారు.

లేఖనాల్లో కనబడని అనేక విధములైన మూఢ నమ్మకాలచేత సంవత్సరాల తరబడి మరియను కప్పిపుచ్చుతున్నారు. ఆమెను ఘనపరచడానికి వారు ఈ పని చేస్తున్నారు. అయితే దానికి వచ్చే చివరి ఫలితం అసలైన మరియ తెలియకుండా పోవడమే. పైన చుట్టబడిన వీటిని నేను తొలిగించగోరతాను. అయితే ఒకటి ఒకటిగా ఈ పని చేస్తాను. మరియను ఘనపరచాలని నీవు బోధింపబడి ఉన్నట్టయితే, నేను తొలిగించే పై కాగితాలు మనుష్యులు కల్పించినవేనని నీవు మనస్సులో ఉంచుకో. నేను చెప్పేది ఏది మరియపై వ్యతిరేక ప్రభావాన్ని చూపదు. పైన కప్పబడినవి తొలిగించినంత మాత్రాన లోపలి బహుమానపు విలువ తగ్గిపోదు. వాస్తవంగా, బహుమానాన్ని సంపూర్ణంగా అభినందించ డానికి గల ఏకైక మార్గం, చుట్టిన కాగితాన్ని తీసి చూడ్డమే.

## బొందితో కైలాసం అనే మూఢ నమ్మకం

ఇటీవల మరియను చుట్టుకున్నదేమిటంటే బొందితో కైలాసమనే మూఢ నమ్మకం,[2] తన భూ నివాస కాలాంతంలో శరీరాత్మలతో[3] మేరి (మరియ) పరలోకానికి ఆరోహణ మైనట్టు 1950లో, ఒక ఋజువుతో ఈ మూఢ నమ్మకం ప్రకటించబడింది. ఈ ఉపదేశంలో రెండు తప్పులున్నాయి. మొదటిది, బైబిలు దీన్ని బోధించడం లేదు.[4] రెండవది, వాస్తవంగా, బైబిలు దీనికి వ్యతిరేకమైనదాన్ని బోధిస్తుంది. "పరలోకం నుండి దిగివచ్చిన వాడే, అనగా పరలోకములో ఉండు మనుష్యకుమారుడే తప్ప పరలోకమునకు ఎక్కిపోయిన వాడెవడును లేడు" అని ప్రభువైన యేసు స్వయంగా చెప్పాడు (యోహాను 3:13).[5] గనుక మొదట చుట్టిన దాన్ని విప్పాలి.

## కళంకము లేని జన్మ అనే మూఢ నమ్మకం

కళంకలేని గర్భాన్ని ధరించడం అనే రెండవ పొరను తాకుతాం. ఈ మూఢ నమ్మకం చాలవరకు యిటీవలదే. ఇది పద్నాలుగు పదిహేను శతాబ్దాల రచనల్లో కన్పించింది

కాని 1854వరకు అది నిర్వచింపబడలేదు. ఇది "మొత్తం వారసత్వపు దుర్మార్గత" అనే సిద్ధాంతంనుండి వచ్చింది. ప్రజలు ఆదాము యొక్క దోషాన్ని వారసత్వంగా పొంది పూర్తిగా దుర్మార్గులైయున్నారని ఈ సిద్ధాంతం బోధిస్తుంది. భ్రష్ఠ సంఘం "సంపూర్ణ వారసత్వపు దుర్మార్గత" అనే సిద్ధాంతాన్ని బోధించింది కాని, సంఘ అధికార క్రమం మాత్రం – మరియ సంపూర్ణ దుర్మార్గతలో జన్మించింది అన్న భావానికి సుముఖంగా లేదు. మరియ "నిష్కళంకంగా"[6] గర్భం ధరించేలా అద్భుతం జరిగింది, గనుక ఆమె మాత్రం "పాపంలో" జన్మించలేదు అని వారు ప్రకటించారు.

మరియ పాపం లేకుండ జన్మించిందనడానికి నాకు ఏ ఆక్షేపణా లేదు ఎందుకంటే ప్రతి బిడ్డ పాపం లేకుండ జన్మించినట్టు బైబిలు బోధిస్తుంది. చిన్న పిల్లలను దగ్గరకు తీసికొని, "పరలోకరాజ్యము ఈలాటివారిదని" ప్రభువైన యేసే తెలియజేశాడు (మత్తయి 19:14; 18:3ను కూడా చూడు). మనలో ప్రతి ఒక్కడు తన పాపానికి తానే బాధ్యుడై యున్నట్టును, తండ్రుల దోషానికి మనం బాధ్యులం కాదు అన్నట్టును ప్రవక్తయైన యెహెజ్కేలు నొక్కి చెప్పాడు (యెహెజ్కేలు 18:20). మన "తండ్రియైన" ఆదాముతో సహా.

ఏదియెలాగున్నా, పాపరాహిత్యము అనే ఈ భావనను భ్రష్ఠ సంఘము యింకో అడుగు ముందుకు తీసికొనిపోయింది. పదహారవ శతాబ్దంలో, వాస్తవమైన లేక వ్యక్తిగతమైన సమస్త పాపములకు మరియ దూరంగా ఉన్నట్టును, తన జీవితంలో ఒక్కసారి కూడా పాపం చేయకున్నట్టును కౌన్సిల్ ఆఫ్ ట్రెంట్ అధికారపూర్వకంగా ప్రకటించింది. దీన్ని మనం అంగీకరించలేం. భూమిమీద జీవించినవారిలో పాపరహితుడైన ఒకే వ్యక్తి యేసుక్రీస్తు మాత్రమేనని బైబిలు బోధిస్తుంది (1 పేతురు 2:22; హెబ్రీ. 4:15); తక్కిన మనమంతా పాపము చేసి దేవుడనుగ్రహించు మహిమను పొందలేకపోయామని బైబిలు తెలిపింది (రోమా 3:10, 23; 1 యోహాను 1:10). లూకా 1లో, మరియ తన స్తుతి గీతాన్ని ఆరంభించి యిలా పలికింది: "నా ఆత్మ నా రక్షకుడైన దేవునియందు ఆనందించెను" (48 వ.) నశించినవారికి మాత్రమే రక్షకుడు కావాలి. మనలో ప్రతి ఒక్కరికి అవసరమైనట్టే తనకు రక్షణ కావాలన్న విషయాన్ని మరియ గుర్తించింది. పాపరహితమైన పరిపూర్ణత అనే పై కవర్ కూడా మరియపైనుండి తీసివేయాలి.

## మరియకు పూజ, ఆరాధన

అన్నిటికంటెను అత్యంత విస్తృతంగా ఉన్న మూడవ కవర్: మరియకు[7] జరిగే పూజ మరియు ఆరాధన.[8] ఇందులో, మరియ ప్రతిమలకు ప్రార్థించడం, మ్రొక్కడం, లేఖనాలు ఎరుగని – "దేవ మాత," "ఆరోగ్య మాత" అనే బిరుదులు మరియకు ఆరోపించడం – చేర్చబడ్డాయి.[9] అంతకంటె ప్రత్యేకంగా మన (కేసును) సంగతిని గురించి దేవునికి చెప్పి వాదించడానికిని, సహాయం చేయడానికిని మరియకు విన్నవించే అభ్యాసం బహు ప్రత్యేకమైంది. పదిహేనవ శతాబ్దంలో, మరియకు ఈ మాటలు చేర్చబడ్డాయి: "పరిశుద్ధమైన మరియా, దేవ మాతా, మాకొరకు ప్రార్థించు." దీని విషయమై నేను

అక్కర కలిగియున్నాను ఎందుకంటె మరియను గూర్చి యిది తప్పుడు ప్రచారం చేస్తుంది. దేవునికిని మనకును మధ్యవర్తిగా[10] మరియ పని చేస్తుందన్న విషయం లేఖనాల్లో ఎక్కడా బోధించడం లేదు. వాస్తవానికి, "... దేవునికిని నరులకును మధ్యవర్తియు ఒక్కడే; ఆయన క్రీస్తుయేసను నరుడు" అని పౌలు చెప్పాడు (1 తిమోతి 2:5; 1 యోహాను 2:1; అపొ. 4:12లను కూడా చూడు).

దీని విషయంలో కూడా నేను అక్కర కలిగియున్నా, ఎందుకంటె దేవుని విషయంలో కూడా యిది అబద్ధం చెప్తుతుంది. మరియకు ఎందుకు ప్రార్థిస్తున్నావని ఒక వ్యక్తిని అడిగినప్పుడు, ఆమె యిచ్చిన సమాధానం యిదే: "ఎవరి మాటైన యేసు వినబోయాడంటే, ఆయన తన తల్లి మాట వింటాడు." దేవుని గూర్చియు ప్రభువైన యేసును గూర్చియు యిది ఏమి చెప్తుతుంది? వారు మన మొర ఆలకించరట, వారిని (influence) ప్రభావితం చేసే వేరొకరిని మనం కనుగొనాలట.[11] ఏదియెలాగున్నా, దేవుడు మనలను ప్రేమిస్తూ మనలను గూర్చి చింతించుచున్నాడని బైబిలు బోధిస్తుంది. "దేవుడు ప్రేమయై యున్నాడు" (1 యోహాను 4:8, 16). "ఆయన మిమ్మునుగూర్చి చింతించుచున్నాడు" (1 పేతురు 5:7). ప్రభువైన యేసు, "మన బలహీనతల విషయంలో తాలిమి చూపగలవాడై యున్నట్టును," అందును బట్టి "ధైర్యముతో మనం కృపాసనము నొద్దకు రాగలుగునట్టును" హెబ్రీ రచయిత నొక్కి పలికాడు (హెబ్రీ. 4:14-16).[12]

అపొ. 1లో తరువాత, సంఘాలకు, క్రైస్తవులకు రాయబడిన పత్రికలతో చేర్చి, క్రొత్త నిబంధనలో మరి ఎక్కడను మరియ పేరు ప్రస్తావించబడలేదు. నేడు విస్తరించి యున్నట్టు మరియపై నొక్కి చెప్పే ఏ కార్యకలాపము కూడా క్రొత్త నిబంధన లేఖకులు ఎరుగరు. మరియను లేఖన విరుద్ధంగా ఘనత నివ్వడం అనే పై కవరు తీసి పారవేయాలి.[13]

## శాశ్వతమైన కన్యాత్వమనే మూఢ నమ్మకం

మరియకు చుట్టిన చివరి పొర (wrapping) దగ్గరకు మనం యిప్పుడు వచ్చాం. ఇది ఎంతగానో గౌరవించబడుతున్నందున నేను బహు జాగ్రత్తగా దీన్ని సమీపిస్తున్నాను. అనేకుల మనస్సుల్లో, యిది మరియను నిర్వచించే విశేష లక్షణమైయుంది. ఈ సిద్ధాంతాన్ని సవాలు చేసినట్టయితే, మరియపై ఎదురు తిరిగినట్టేనని వారు భావిస్తారు. మరియ యొక్క శాశ్వత కన్యత్వమనే మూఢ నమ్మకాన్ని గూర్చి నేను మాట్లాడుతున్నా. ఇది అన్నింటికంటె అతి ప్రాచీనమైనది. అయితే అపొస్తలుల ఆరంభానికి మాత్రం యిది కొన్ని వందల సంవత్సరాల తరువాతనే వచ్చింది. మరియ యొక్క శాశ్వత కన్యత్వమనే భావన అయిదవ శతాబ్దంలో తేటపడనిదిగా సూచింపబడింది. తరువాత ఏడవ శతాబ్దంలో అధికార పూర్వకంగా దాని బోధ ఆరంభమైంది.

పైకి, ఈ ఉపదేశం (హాని లేకుండా) నిష్కపటమైనదైనట్టు కన్పిస్తుంది. మరియ కన్యగా మిగిలియుంటేనేమి లేకుంటేనేమి? అందులో వ్యత్యాసముంది; ఎందుకంటే అది లేఖనాల్లో బోధింపబడలేదు. గర్భం ధరించినప్పుడును, ప్రభువైన యేసును కన్నప్పుడును మరియ కన్యగా ఉన్నది వాస్తవమే (మత్తయి 1:23, 25), కాని ఆ స్థితిలో ఆమె అలాగే

కొనసాగిందనడానికి ఏ రుజువూ లేదు. అయితే మరియయు యోసేపును వివాహం చేసుకున్నట్టు, మరియ యోసేపునకు నిజంగా భార్యగా ఉన్నట్టును లేఖనాలు సూచిస్తున్నాయి.[14] "ఆమె కుమారుని కనువరకు ఆమెను ఎరుగకుండెను" అని యోసేపును గూర్చి మత్తయి 1:25 చెప్పుతుంది. (మత్తయి 1:18 కూడా చూడు.) ప్రభువైన యేసుకు నలుగురు సహోదరులును యిద్దరు సోదరీమణులు ఉన్నట్టు మత్తయి 13:55, 56 చెప్పుతుంది.[15] వారిరువురికి మరికొందరు పిల్లలు కలిగారని మనం ఈ లేఖన భాగాన్ని సహజ ధోరణితో స్వీకరించాలి.[16]

మరియ శాశ్వత కన్యత్వం అనే ఈ మూఢ నమ్మకం యింకో విభేదాన్ని కలిగిస్తుంది. అది వివాహమనే దైవిక ఏర్పాటును కుటుంబ సహజీవనాన్ని అపకీర్తిపాలు చేసి, కొన్ని విధాలుగా వివాహ రహిత జీవితం వైవాహిక జీవితం కంటె కొన్ని విషయాలలో ఎక్కువ పరిశుద్ధమైనదనే తలంపుకు దోహదం చేస్తుంది. పరిశుద్ధమైన జీవితాలను జీవించగోరినవారు వివాహం నిషేధించడమనేది మత భ్రష్టత్వ గుణ లక్షణాల్లో ఒకటని పౌలు ముందుగా సూచించాడు:

> ... కొందరు అబద్ధికుల వేషధారణవలన మోసపరచు ఆత్మలయందును దయ్యముల బోధయందును లక్ష్యముంచి, విశ్వాస భ్రష్టులగుదురని **ఆత్మ** తేటగా చెప్పుచున్నాడు. ఆ అబద్ధికులు, వాతవేయబడిన మనస్సాక్షిగలవారై, వివాహము నిషేధించుచు, ... ఆహార వస్తువులను కొన్నిటిని తినుట మానవలెనని చెప్పుచుందురు (1 తిమోతి 4:1–3).

ఏదియెలాగున్నా, "అన్నిటిలో వివాహము ఘనంగా ఎంచబడాలని" లేఖనాలు అంటున్నాయి. "వివాహము అన్ని విషయములలో ఘనమైనదిగాను, పానుపు నిష్కల్మష మైనది గాను ఉండవలెను" (హెబ్రీ. 13:4ఎ) అని KJV కూడా చెప్పుతుంది. మరియ తన వివాహాన్ని చేసుకోలేదు అనే భావన ఆమె ఘనతను తగ్గించుతుందే గాని హెచ్చు చేయలేదు. నీ మనస్సులో ఎంత మంచిగా దాన్ని ఎంచినా, శాశ్వత కన్యత్వమనే పై పొరను మరియపైనుండి తొలిగించాలి గత్యంతరం లేదు.

సూచనలు

[1]క్రీస్తు "స్త్రీయందు పుట్టి" అన్న గలతీ. 4:4లో పరోక్షమైన ప్రస్తావన చేయబడింది. [2]క్రీస్తుతో కూడ మరియ సహ – విమోచకురాలన్న వాదనతో కూడ, యితర మూఢ నమ్మకాలున్నాయి. [3]"బుల్" అనేది పోపుచే చేయబడి ముద్రతో ముద్రింపబడినదైయుంది. ("ముద్ర" అనేదానికి "బుల్లా" అనేది లాటిన్ పదం). [4]"సంఘము దీన్ని ఎల్లప్పుడు నమ్ముతూ బోధిస్తుందని" ప్రతి మూఢ నమ్మకాన్ని గూర్చి చెప్పబడింది. అది నిజమైతే ఆ మూఢ నమ్మకాన్ని గూర్చి లేఖనాల్లో ఉండాలి. మరియు రెండు మూడు శతాబ్దాల్లోని రచనల్లో కన్పించాలి – కాని అలాటిది ఏదీ లేదు. ఈ మూఢ నమ్మకం దైవప్రేరేపితమగు లేఖనాల్లో లేదని నొక్కి చెప్పుతాను (2 తిమోతి 3:16, 17). రాయబడిన వాక్యము "జీవమునకును భక్తికిని కావలసినవాటినన్నిటిని" మనకు దయచేస్తుంది (2 పేతురు 1:3). [5]తన జీవిత కాలంలో ప్రభువు ఈ సంగతులు చెప్పాడని, తరువాత మరియ ఆరోహణమయ్యిందని ఎవరైనా చెప్పబూనుకుంటే, ఈ వాస్తవాలను చూపించు: (1) ప్రభువు మాటలు ప్రవచన రూపమైనవి. భవిష్యత్తును సూచించే ప్రవచనపు భూతకాలాన్ని ఆయన ఉపయోగించాడు. (2) మరియ చనిపోయిన

అనేక సంవత్సరాల తరువాత – క్రీ.శ. 90ల్లో యోహాను ప్రభువు మాటలను రికార్డు చేశాడు. [6]"Immaculate" అంటే – "శుద్ధి చేయలేనంత శుద్ధిగాను; మచ్చలేనిదిగాను; డాగు, కళంకము లేనిది; పవిత్రమైనద"ని అర్థం. [7]మరియ నిజంగా ఆరాధింపబడలేదు, పూజింపబడలేదని చెప్పబడింది. దేవుని ఎదుట వంగుటకు, మరియ యెదుట వంగుటకు వ్యత్యాసమున్నట్టు చెప్పబడింది. ఏదియెలాగున్నా, అటు కథోలిక్ రచనలలోను యిటు కథోలిక్ నమ్మకస్థులలోను, దాన్ని నీవు ఏమనదలచుకున్నా, మరియ ఆరాధింపబడి ఘనపరచబడింది. [8]దీన్ని కొన్నిసార్లు "మరియారాధన" అని అంటారు. దీన్ని వ్యక్తపరచే ఒక విధానం 1955లో స్థాపింపబడిన మరియ రాణి పండుగ చేయడం. [9]క్రొత్త నిబంధనలో మరియ "నా ప్రభువు తల్లి" అనియు (లూకా 1:43), "యేసు తల్లి" (యోహాను 2:1) అనియు సూచింపబడిందే గాని (దేవుని తల్లి) దేవ మాత అని ఎన్నడూ సూచింపబడలేదు. క్రీస్తు దేవత్వం నిత్య స్వభావంగలదైయుంది (యోహాను 1:1–3; హెబ్రీ. 1:10–12). అది మరియ మీద ఏ రూపంగానూ ఆధారపడియుండలేదు. కేవలం ప్రభువు భౌతికమైన దేహము మరియనుండి వచ్చింది (రోమా 1:3; యోహాను 3:6 చూడు). [10]లేక "mediatrix" ("మధ్యవర్తి"కి స్త్రీ రూపం అది).

[11]దేవుని తీర్పు కఠినంగా తీవ్రంగా ఉంటుందనే భావననుండి ఈ తలంపు వచ్చియుండవచ్చు. [12]ఆమె స్త్రీ అయ్యున్నందున, మరియ ఎక్కువ తాలిమి గలిగియుంటుందని చెప్పబడింది. దేవుడు ఎల్లప్పుడు పుంలింగంలోనే మాట్లాడినా, ఆయన సర్వ సద్గుణాల సమృద్ధుడైయున్నాడు. యెషయా 49:15 చదువు. [13]తన జీవిత కాలంలో, భౌతికమైన బాంధవ్యాలకంటె ఆత్మ సంబంధమైన బాంధవ్యాలు ముఖ్యమైనవని తన తల్లి విషయంలో కూడ యిది వాస్తవమని ప్రభువు నొక్కి పలికాడు (మత్తయి 12:47–50; లూకా 11:27, 28). [14]యూదుల చట్టాన్ని బట్టి పెండ్లి కార్యం జరిగేవరకు ఒక వివాహం, వివాహమే కాదు. వివాహమందు, లైంగిక బాంధవ్యం కాదనడానికి వీలులేదని క్రొత్త నిబంధన సూచించింది (1 కొరింథీ. 7:3–5). [15]ఆ తోడబుట్టువులు ఒక తల్లి బిడ్డలేగాని ఒక తండ్రి బిడ్డలు కారు. (ప్రభువైన యేసుకు తండ్రి దేవుడు, వారికి తండ్రి యోసేపు). [16]వీరు గతంలో జరిగిన మరో వివాహానికి పుట్టిన యోసేపు పిల్లలైనా అయ్యుండాలి. లేదా వారు యేసునకు వరుసకు సోదరులైనా అయ్యుండాలని చెప్పబడింది. ఈలాటి పరిస్థితిలో ఏదీ సాధ్యం కాదని సందర్భాన్ని బట్టి తెలుస్తుంది. దీన్ని గూర్చి ఆలోచించు. వారు యేసుకు "సహోదరులు" అనడంలో, ముందు జరిగిన వివాహంవలన వారు యోసేపుకు కుమారులైయుంటే, ప్రభువైన యేసు గాక, వారిలో ఒకడు దావీదు సింహాసనానికి చట్ట బద్ధమైన వారసుడైయుండేవాడే.

# యోసేపుపై ప్రసంగం

మన ప్రసంగాలలో మరియయే అలక్ష్యం చేయబడినట్టయితే, యోసేపు రెండంతలు అలా చేయబడియుంటాడు. యోసేపుపై రెండు ప్రసంగ ప్రారంభాలు యిక్కడ యివ్వబడ్డాయి.

ప్రసంగ ప్రారంభం #**1:**

## తన కుమారుని పెంచుటకు దేవుడు కోరుకున్న మనిషి

నా జీవితంలో పలుమారులు, భవిష్యత్తు అనిశ్చయం అనిపించినప్పుడు, మాకేదైనా సంభవించితే మా ఆడపిల్లలను పెంచడానికి ఏర్పాటు చేసి ఉంచాను. నీవనుకున్నట్టుగా ఆ విషయాన్ని మేము బహు తీవ్రంగా ఆలోచించాము. ఆ పని ఎవరంటే వారు చేయడానికి మేము యిష్టపడలేదు. నీ పిల్లలను పెంచడానికి నీవు ఎవరిని కోరుకుంటావు? ఆ వ్యక్తిలో ఏలాటి లక్షణాలుండాలని నీవు కోరతావు?

ఈ ఆలోచనా ధోరణిని యోసేపుకు వర్తింపజేయి – అప్పుడు యోసేపులో మనకందరికి అవసరమయ్యే గుణగణాలను పేర్కొను. నీవు ఆరంభించడానికి నీకు యిక్కడ కొన్ని ఆలోచనలు యివ్వబడ్డాయి. అతడు దేవుని బిడ్డ (ఒక యూదుడు); అతడు నీతిమంతుడు (మత్తయి 1:19; దురదుష్టమేమిటంటే, దేవుని పిల్లలందరు నీతిమంతులు కారు); ఇతరులను బాధించడానికి యిష్టపడనివాడు (1:19); అతడు దేవునియందు విశ్వాస ముంచినవాడు (గుప్తం చేయబడింది); అతడు ధైర్యవంతుడు (అతడు భయపడినవాడు కాడు; 1:20 చూడు). వీటన్నిటికి పైగా, అతడు విధేయుడు; అతనితో దేవుడు ఎప్పుడు మాటలాడినా, అతడు తక్షణమే అంగీకరించాడు.

యోసేపు జీవితాన్ని నీవు సర్వే చేస్తూ, ప్రభువుతో అతనికున్న సంబంధాన్ని గూర్చి ఆలోచిస్తూ, పిల్లలను పెంచడంలో పాత నిబంధన దిక్సూచులను కూడా ఆలోచించు. ద్వితీయో. 6:6, 7, 20, 21లో – పిల్లలకు తర్ఫీదునిచ్చే బాధ్యత తండ్రులమీద ఉండి కుమారులకు అది అందింది.

ప్రసంగ ప్రారంభం #**2:**

## జీవితాన్ని మార్చుకొన్న మనిషి

"యోసేపు నిద్ర మేలుకొని **ప్రభువు** దూత తనకు ఆజ్ఞాపించిన ప్రకారముచేసి, …'' (మత్తయి 1:24). చేయుమని దేవుడు తనకు ఆజ్ఞాపించినవాటిని చేయడానికెన్నడు

వెనుకాడని ఈ మనిషిని గూర్చి ఒక క్షణంపాటు ఆలోచించు. "ఈ మనిషి ఎవరు?" అని అడిగెందుకు సమయం తీసికో.

ప్రభువైన యేసు యొక్క ఆరంభ జీవితంలో అనేకుల మనస్సులలో యోసేపు రెండవ స్థానానికి నెట్టబడినవాడై మరియ గ్రహణంచేత కప్పబడినవాడైయున్నాడు – సత్రం నడిపేవాడు, గొర్రెల కాపరులు, తూర్పు దేశపు జ్ఞానులు అనేవారి స్థాయిలోనే అతడు నిలిచియున్నాడు. ఏదియేలాగున్నా, అతడు బహు అసాధారణమైన వ్యక్తియై ఉండాలి, లేకుంటే తన కుమారుని బాధ్యతను అప్పగించడానికి దేవుడు అతనిని కోరుకొని యుండేవాడు కాదు.[1] అతనికున్న ప్రత్యేకమైన యోగ్యతలలో, అతడు రాజైన దావీదువారసత్వానికి చెందినవాడు. యూదులకు, శరీర సంబంధమైన సంతతిగా ఉండడం కంటె (మరి ఎక్కువగా) చట్ట సంబంధమైన సంతతిగా ఉండడం ప్రధానమైయుంటుంది. ఈ విధంగా, యోసేపు ప్రభువైన యేసుకు వాస్తవానికి తండ్రి కాకపోయినా (లూకా 3:23), ఒక లేఖకునికి అతని వల్లనే ప్రభువు వంశావళి జాడ తెలిసింది. (మత్తయి 1:16).

"ఎవని జీవితం మార్చబడిందో" అని యోసేపును గురించి నేను ఆలోచిస్తాను: మరియను వివాహం చేసికోడంతోనే మారిపోయింది, యేసు అనే ఒక శిశువు అతని జీవితంలోనికి వచ్చింది గనుకనే మారిపోయింది.

## యోసేపు జీవితంలో మార్పులు

(1) **స్థలంలో మార్పులు.** నజరేతులో యోసేపు ఒక సాధారణమైన వడ్రంగి (మత్తయి 2:23; 13:55; లూకా 2:4, 39). మరియను తన భార్యగా అంగీకరించక ముందు, యెరూషలేము దాటి అతడు ఎన్నడు పయనించి ఉండకపోవచ్చు (లూకా 2:41). వారి వివాహమయ్యి ఎక్కువ కాలం కాకముందే, రోమా చక్రవర్తి ఆదేశం, అతనిని నూతనంగా వివాహమైన తన భార్యతో యెరూషలేమునకు దక్షిణంగా ఉన్న బేత్లెహేమునకు పంపింది. అక్కడ ప్రభువైన యేసు జన్మించాడు (లూకా 2:1–7).

కొన్ని దినాల తరువాత, "ఆయనను **ప్రభువుకు** ప్రతిష్ఠ చేయబడవలెనని" నూతన శిశువును వారు యెరూషలేము తీసికొనిపోయారు (లూకా 2:21, 22). అటు తరువాత, కొద్ది కాలం వారు నివసించిన బేత్లెహేమునకు తిరిగి వచ్చి, యోసేపు పట్టణంలో తన వృత్తిని కొనసాగించినట్టున్నాడు. వారు అక్కడ ఉన్నప్పుడు తూర్పు దేశపు జ్ఞానులు "యింటిలోనికి వచ్చి, తల్లియైన మరియను ఆ శిశువును చూచారు" (మత్తయి 2:11).

తొందరలోనే, యోసేపు తన జీవితంలోనే అత్యంత దూర ప్రయాణం చేయవలసి వచ్చింది. రాజుగారి కోపాన్ని తప్పించుకొనడానికి అతడు తన కుటుంబంతో ఐగుప్తు పారిపోయాడు (మత్తయి 2:1–18). హేరోదు మరణించేవరకు మరియ, ప్రభువైన యేసు పిరమిడ్ దేశంలో నివసించారు. తరువాత దేవుడు వారిని తిరిగి పాలస్తీనాకు పిలిచాడు (మత్తయి 2:19–21). అప్పుడు వారు తిరిగి బేత్లెహేముకు వెళ్లక నజరేతుకు తిరిగి వచ్చారు. ఆ ప్రయాణం పలు సంవత్సరాలకు ముందు ఆరంభమయ్యింది.

(2) **అతని పూచీలో మార్పు.** యోసేపు చేసిన ప్రాంతాల మార్పులు ఎంత తటాలున

మార్చబడ్డాయో, అతని బాధ్యతల మార్పులు అంతకంటె అధికమయ్యాయి. అతడును మరియయు వివాహమంతో జత అయ్యేవరకు, ఒక ప్రత్యేకమైన పనికి సంబంధించి, తగిన కొయ్యను (చెక్కను) సరియైన పనిముట్టును వినియోగించడానికి మాత్రమే తీవ్రమైన నిర్ణయాలు తీసికోవలసి వచ్చేది. నజరేతులో అతడు మరియకు భర్తయైన తరువాత, వెంటనే అతనికి యింటి బాధ్యతలు చేపట్టవలసిన అవసరం వచ్చింది. అతడు బేత్లెహేము నకు వెళ్లినప్పుడు, నూతన శిశువు ముఖాన్ని చూచిన మనస్సాక్షిగల ప్రతి తండ్రివలె అతడు భారాన్ని వహించవలసి వచ్చింది. ఐగుప్తుకు పారిపొమ్మని దేవదూత అతనికి తెలియజేసినప్పుడు, ప్రశస్తమైన ఈ బిడ్డను కాపాడాలనే బాధ్యత గాఢంగా అతని మనస్సులో నాటుకొని ఉండవచ్చు. అతడు తిరిగి నజరేతునకు వచ్చినప్పుడు, క్రొత్త బాధ్యతలో అతి కష్టమైన భాగం ఆరంభమయ్యింది: తన సంరక్షణలో ఉన్న ప్రత్యేకమైన వానిని అనుదినము రూపుదిద్దే పని.

"తన బిడ్డకు వృత్తి నేర్పనివాడు దొంగతనాన్ని నేర్పువాడు" అని యూదులు నమ్మేవారు. చిన్న సుత్తి పట్టడానికి బాలుడైన యేసుకు చేతనయ్యే వయస్సు వచ్చినతోడనే, తన ప్రక్కనే పని చేయడానికి యోసేపు ఆయనకు ఒక చిన్న బెంచ్ ఏర్పాటు చేసియుండవచ్చు (మార్కు 6:3). ఏదియెలాగున్నా, అతి ముఖ్యమైన తర్ఫీదు ఆత్మ సంబంధమైనది. పాత నిబంధనలోని మహా గొప్ప కథలను ఆయనకు చెప్పడానికి తోడు, యోసేపు ఆయనను సమాజ మందిరపు పాఠశాలకు తోడుకొని పోతూ ఉండవచ్చు (లూకా 4:16). మరియతో జతకూడి యోసేపు చేసిన ప్రయత్నాలు ఫలభరితమయ్యాయి. ఎలాగంటే, "బాలుడు జ్ఞానముతో నిండుకొనుచు, ఎదిగి బలము పొందుచుండెను; దేవుని దయ ఆయనమీద నుండెను" (లూకా 2:40).[2]

## నీ జీవితంలో మార్పులు

యోసేపువలె నివసించవలసిన ప్రాంతాలు నీవు మార్చుకొన నవసరం లేకపోవచ్చు,[3] కాని నీ జీవితంలో తప్పనిసరిగా మార్పులు కలుగుతాయి.[4] మార్పులు ఎల్లవేళలా ఆనందదాయకంగా ఉండవు. అయితే మనం కోరుకున్నా లేకున్నా అవి వస్తాయి.

విషాదకరమైన విషయమేమంటే, తమ జీవితాల్లో కొన్ని మార్పులు అవసరమని కొందరు గ్రహించరు; పసితనపు అలవాట్లు మార్చుకోకుండ వారు పెద్దవారు కాజూస్తారు. తమ స్వార్థపరమైన భావాలు మార్చుకోకుండ వారు పెండ్లాడగోరతారు. తమ కార్యకలాపాలు మార్చుకోకుండ వారు తండ్రులైయుండ జూస్తారు.[5] తమ జీవితాలను హృదయాలను మార్చుకోకుండగనే కొందరు పరలోకం వెళ్లగోరతారు.[6]

ప్రతి వ్యక్తి జీవితంలో కూడా మార్పులు అవసరమైయుంటాయి – అతి ముఖ్యమైన మార్పు ప్రభువు సారూప్యంలోనికి రూపాంతరం పొందడం (2 కొరింథీ. 3:18). మనం క్రైస్తవులుగా మారినప్పుడు, బాప్తిస్మమనే నీటి సమాధిలోనుండి, "నూతన జీవము పొంది నడుచుకొనడానికి" లేపబడ్డాం (రోమా 6:4). అటు మీదట మనం "నూతన జీవిలా" జీవించాలి (2 కొరింథీ. 5:17 చూడు).[7]

## ముగింపు

యోసేపును – జీవితం మారిన మనిషి అని నేను పిలిచాను. ప్రభువుకున్న మహా శక్తిని బట్టి, మనమందరం మార్పు పొందిన జనులమైయుండాలి.

తన జీవితంలోనికి ప్రవేశించిన మార్పులను యోసేపు అంగీకరించాడు. మరియు ఆ మార్పులు తెచ్చిన బాధ్యతలను నెరవేర్చడానికి తన సామర్థ్యమంతటిని అతడు ఉపయోగించాడు. దేవుడు తనకు ఏమి ఆజ్ఞాపించాడో దానంతటిని వెనుకాడకుండ జరిగించిన యోసేపువలె ఉండుటకు దేవుడు మనకు సహాయము చేయును గాక![8]

---

సూచనలు

[1]సరియైన మార్గంలో పిల్లలను పెంచడమనే ప్రాథమిక బాధ్యతను కుటుంబమందు దేవుడు పురుషునికి అప్పగించాడు (ఎఫెసీ. 6:4 చూడు). [2]పన్నెండేండ్ల ప్రాయంలో ప్రభువు దేవాలయంలో విడువబడిన సంఘటనను నీవు యిక్కడ ఉపయోగింప కోరవచ్చు. ఏదో ఒక రూపంలో, యోసేపు జీవితాన్ని నీవు చూపించాలి. ప్రభువు తన పరిచర్య ఆరంభించక మునుపు యోసేపు చనిపోయాడని నీవు చెప్పగోరవచ్చు. అయినా, అతని మరణానికి ముందు, దేవుడు తనకు యిచ్చిన బాధ్యతను – ప్రభువు వారికి దైవికమైన తర్ఫీదును యిచ్చియున్నాడు. [3]ప్రభుత్వ ఉద్యోగస్తులైతే, తమ జీవితాల్లో పలు చోట్లకు మార్పు చేయబడతారు. [4]అనేక మంది జీవితాల్లో – పెద్దవారయ్యే కొద్ది జరిగే మార్పులను అంగీకరించే నూతన బాధ్యతలను సూచించు. [5]యోసేపు జీవితంలో జరిగినట్టు మన జీవితంలోను – వివాహమందు, పిల్లలను కనుకున్నప్పుడు – మార్పులు జరుగుతాయి. వీటితో దేవుడు అనుగ్రహించిన బాధ్యతలను మనం అంగీకరింపవలసి ఉంటుంది. [6]మారుమనస్సు యొక్క ఆవశ్యకత (లూకా 13:3; అపొ. 2:38; 17:30) మన జీవితాలను, హృదయాలను రక్షింపబడడానికి – మార్చుకొనడానికి ఆదేశాలు జారీ చేస్తుంది. [7]ఈ ఆలోచనను వివరింపవచ్చు. [8]సువార్తకు వెంటనే లోబడమని పిలుపునివ్వడానికి యిది సరియైన చోటైయుంటుంది (అపొ. 2:37, 38, 41).

# క్రీస్తు జన్మించినది ఎప్పుడు?

**సంవత్సరం**

ఆరవ శతాబ్దపు సన్యాసియైన డియోనిసియస్ ఎక్సిగస్ క్రైస్తవ లోకం అని పిలువబడేదాని సమస్త సంఘటనలు క్రీస్తు జన్మనుండి కాల నిర్ణయం చేయాలనే ఆలోచనను మొదటిగా చెప్పాడు. క్రీస్తు జన్మించిన అసలైన సంవత్సరాన్ని నిర్ణయించ పూనుకున్నాడు. (నేడు మనం కాలాన్ని లెక్కించే రూపంలో) క్రీ.శ. 525లో, రోమా చరిత్రలోని 753వ సంవత్సరంలో క్రీస్తు జన్మ జరిగినట్టు అతడు ప్రకటించాడు. అనేక సంవత్సరాల తరువాత, అతడు నాలుగు లేక అయిదు సంవత్సరాల కాలం పొరపాటు పడినట్టు తెలిసింది – కాని ప్రపంచపు రికార్డులు ఎలాగున్నాయో అలాగే విడిచిపెట్టాలనే తీర్మానం జరిగింది. అందువలన, "క్రీ.పూ." ("క్రీస్తు పూర్వం") కొన్ని సంవత్సరాలు ముందుగానే క్రీస్తు జన్మించాడనే సాధారణ నమ్మకం మనకు ఉంది.

క్రీస్తు జన్మించిన ఖచ్చితమైన సమయాన్ని బైబిలు యివ్వలేదు. అయితే లేఖనాల్లో లభ్యమయ్యే సమాచారాన్ని బట్టి – ఆయన జన్మ సంవత్సరాన్ని గూర్చి విద్యావంతుల ఊహకు అనుమతించుతుంది:[1]

(1) రోమీయుల క్యాలండరును బట్టి 750 వసంత కాలపు ఆరంభంలో మహా హేరోదు చనిపోయినట్టు చరిత్ర రికార్డులు సూచిస్తాయి. దానికి ఆరు నెలలు లేక సంవత్సరం లోపు[2] క్రీస్తు జన్మించాడు – ఈ విధంగా 749లో (అంటే డియోనిసియస్ ఎక్సిగస్ లెక్కించిన దానికి 4 సంవత్సరాల ముందు) జన్మించినట్టు తేలింది.

(2) "తిబెరి కైసరు ఏలుబడిలో పదునైదవ సంవత్సరమందు" (లూకా 3:1ఎ) బాప్తిస్మమిచ్చు యోహాను తన బహిరంగ పరిచర్యను ఆరంభించినట్టు లూకా వ్రాశాడు. 765ను తిబెరి కైసరు ఏలుబడి యొక్క ఆరంభంగా[3] లూకా ఉపయోగించాడనే ఊహతో, యోహాను తన పరిచర్యను ఆరంభించినప్పుడు 30 ఏండ్లవాడని ఊహించి[4]నప్పుడు, యోహాను యొక్క జన్మ 750కిని, ప్రభువైన యేసు జన్మ ఆరు నెలల తరువాతకిని పెట్టబడింది.

(3) ప్రభువైన యేసు బహిరంగ పరిచర్యలోని మొదటి పస్కా సమయంలో, హేరోదు కట్టించే దేవాలయం 46 సంవత్సరాలకు ముందు ప్రారంభమైనట్టు జనులు చెప్పారు (యోహాను 2:20 చూడు). హేరోదు ఆ పనిని 735లో ప్రారంభించినట్టు లభ్యమయ్యే రికార్డులు సూచిస్తున్నాయి. యోహాను 2లోని సంభవాలు దీనిని 781గా నిలుపుతాయి. ఈ మొదటి పస్కా క్రీస్తు జీవిత కాలంలో 31వ సంవత్సరం వచ్చిందని ఊహించితే, అది ఆయన జన్మను 750 ప్రాంతంలో ఉంచుతుంది.

దీనినంతటిని ఆలోచిస్తే, రోమీయుల క్యాలండరు ప్రకారం క్రీస్తు 750 లేక 749లో జన్మించి ఉంటాడని – అంటే క్రీ.పూ. 4 లేక 5లో జన్మించి ఉంటాడని యిబ్బంది లేకుండా చెప్పవచ్చు.

## సంవత్సరంలోని కాలం

క్రైస్తవ్యం స్థాపింపబడి శతాబ్దాలు జరుగుతుండగా, జనవరి 5, ఏప్రిల్ 20, మే 20, మరియు డిసెంబరు 25లతో చేర్చి, క్రీస్తు జన్మకు రకరకాలైన తేదీలు యివ్వ పూనుకున్నారు. డి. జార్జి వండర్‌లిప్ యిలా అన్నాడు,

> యేసు జన్మించిన నెల తెలియదు. నాల్గవ శతాబ్దపు ఆరంభంవరకు యేసు జన్మ ఆచరణ అనుసరణగా సంఘము ఏ పండుగ చేయలేదు. (సాతుర్నాలియా) Saturnalia అనే విగ్రహ సంబంధమైన రోమీయుల పండుగను తొలగించి దాని స్థానంలో డిసెంబరు 25వ తేదీని క్రైస్తవులు ఏర్పరచుకోగలిగారు – రోమీయుల దేవతయైన శని గౌరవార్థం అది ఆచరింపబడేది.[5]

క్రీస్తు జన్మ సమయాన్ని గూర్చి పండితులందరు ఏకీభవించిన దాదాపు ఒకే విషయం అది చలి కాలం కాదన్నదే. ఎ. టి. రాబర్ట్‌సన్ యిలా వ్రాశాడు,

> నవంబరునుండి మార్చివరకు మందలను సాధారణంగా దొడ్లలోనే ఉంచుతారు. మందలతో ఆ కాలమందు గొర్రెల కాపరులు పొలములో ఉండరు గనుక రుజువైనట్టు కన్పించే ప్రాముఖ్యమైన విషయం ఆ కాలం డిసెంబరు 25 కాదని. బేత్లెహేమంత దూరపు దక్షిణాన పర్వత భూముల్లో కాపలా కాయడానికి డిసెంబరు రాత్రులు అనుమతించడం దుర్లభం. దీనికి తోడు, బేత్లెహేమునుండి నజరేతువరకు ఉండే దూర ప్రయాణం శీతలపు, వర్షాకాలమందు యోసేపు మరియలు చేసి ఉండరు.[6]

హెచ్. ఐ. హెస్టర్ పై దానితో ఏకీభవిస్తాడు: "చల్లటి వాతావరణంలో కొండలపై రాత్రులందు కాపరులు తమ మందలను శీతాకాలపు మధ్య భాగంలో కాయడం జరిగియుండదు, వేసవి చివరలోగాని లేక ఆకు రాలు కాలపు (వసంత కాలపు) ఆరంభంలోగాని అది సరియైన కాలమైయుంటుంది."[7]

యేసు జన్మ యొక్క అసలైన సమయాన్ని బైబిలు యివ్వలేదనే వాస్తవం, ఆ వివరం అంత ప్రాముఖ్యమైనది కాదని సూచిస్తుంది. ఆయన ఏ సమయంలో (రోజున) జన్మించాడనే దాని విషయంలో అత్యాసక్తిని కనుపరచడం కంటె, ఆయన జన్మించాడని ఎరగడం ఎంతో అధిక ప్రాముఖ్యమైనదై ఉంది.

---

సూచనలు

[1]"కురేనియు సిరియ దేశమునకు అధిపతియై ఉన్నప్పుడు జరిగిన మొదటి ప్రజా సంఖ్య" అనే లూకా ప్రతిపాదన యిందులో చేర్చబడలేదు (లూకా 2:2). ఈ సమయం మొదటి శతాబ్దపు పాఠకులకు సూటిగా సూచించింది; మనకు కాదు, ఆలాటి జనాభా లెక్కలు తీయబడినట్టు పండితులు యిప్పుడు అంగీకరిస్తారు గాని, అది తీయబడిన ఖచ్చితమైన తేదీ మీద వారికి అంగీకారం కుదరలేదు. [2]"రక్షకుని వెదకుట" అనే ప్రసంగంలో చూడు. [3]765లో కైసరు ఔగుస్తుతో తిబెరి కైసరు రెండు సంవత్సరాల పాలనను ప్రారంభించాడు. [4]యోహాను యాజక కుటుంబంలోనుండి వచ్చాడు (లూకా 1:5), యాజకులు తమ పరిచర్యను 30 ఏండ్ల ప్రాంతంలో ఆరంభించేవారు (సంఖ్యా. 4:3). క్రీస్తు ప్రభువు తన పరిచర్యను దాదాపు "30 ఏండ్ల ప్రాయంలో ప్రారంభించాడు" (లూకా 3:23). ప్రభువైన యేసు పరిచర్యకు కొంచెం ముందుగా యోహాను తన పరిచర్యను ముప్పది ఏండ్ల వయస్సులో ప్రారంభించాడు – అనే దానితో యిది సరితూగుతుంది. [5]D. George

Vanderlip, *Jesus of Nazareth, Teacher and Lord* (Valley Forge, Pa.: Judson Press, 1994), 67. [6]A. T. Robertson, *A Harmony of the Gospels for Students of the Life of Christ* (New York: Harper & Row, 1950), 267. [7]H. I. Hester, *The Heart of the New Testament* (Liberty, Mo.: Quality Press, 1963), 99.

---

## సర్వానికి చాలిన క్రీస్తు

క్రీస్తు సమస్తానికి చాలినవాడు

**కళాకారుడు** – అతడు అతి కాంక్షణీయుడు (పరమగీతం 5:16).
**శిల్పి** – ఆయన ముఖ్యమైన మూల రాయియై ఉన్నాడు (1 పేతురు 2:6).
**భక్షకారుడు** – ఆయన జీవాహారమైయున్నాడు (యోహాను 6:51).
**నిర్మాణకుడు** – ఆయన స్థిరమైన పునాదియై ఉన్నాడు (యెషయా 28:16; 1 కొరింథీ. 3:11).
**వడ్లవాడు** – ఆయన ద్వారమైయున్నాడు (యోహాను 10:9).
**వైద్యుడు** – ఆయన గొప్ప వైద్యుడైయున్నాడు (మార్కు 2:17).
**ఎలక్ట్రీషియన్** – ఆయన లోకమునకు వెలుగైయున్నాడు (యోహాను 8:12).
**కర్షకుడు** – ఆయన విత్తువాడును, కోత యజమానుడునై యున్నాడు (మత్తయి 13:37; లూకా 10:2).
**మూలధనం పెట్టువాడు** – ఆయన శోధింప శక్యము కాని ఐశ్వర్యమైయున్నాడు (ఎఫెసీ. 3:8).
**ఆభరణములనమ్మువాడు** – ఆయన సజీవమైన ప్రశస్తమైన రాయియై ఉన్నాడు (1 పేతురు 2:4).
**ఉత్తరవాది** – ఆలోచన కర్త, చట్టమునిచ్చువాడు, న్యాయవాది (యెషయా 9:6; 1 యోహాను 2:1).
**వార్తాపత్రిక మనిషి** – ఆయన మహా సంతోషకరమైన సువర్తమానం (లూకా 2:10).
**ప్రకటించువాడు** – ఆయన దేవుని వాక్యమైయున్నాడు (యోహాను 1:1).
**సేవకుడు** – ఆయన మంచి యజమానుడు (మత్తయి 25:21, 23).
**కష్ట జీవి** – ఆయన విశ్రాంతినిచ్చువాడు (మత్తయి 11:28).
**సంచారకుడు** – ఆయన మార్గమైయున్నాడు (యోహాను 14:6).

లియోనార్డ్ వి. బచ్‌మన్

# వ్యక్తిగతమైన క్రీస్తు పరిచర్య ఎంత కాలం కొనసాగింది?

ప్రభువు యొక్క వ్యక్తిగతమైన పరిచర్య మూడున్నర సంవత్సరాలు కొనసాగిందని తరచుగా చెప్పబడుతుంది. యోహాను సువార్త నాలుగు పస్కా పండుగలను గురించి వివరిస్తుందన్న వాస్తవం అందరూ నమ్మిన జ్ఞానవంతమైన ఊహ. యోహాను తప్పక మూడు పస్కా పండుగలను ప్రస్తావించుతాడు: 2:13; 6:4; 13:1. "యూదుల పండుగ ఒకటి వచ్చెను" అనేది నాల్గవ రిఫరెన్స్ (5:1), అది పస్కా పండుగయై ఉండవచ్చు, కాకపోవచ్చు. ఇది పస్కా పండుగయేనంటూ పలు విధములైన వివరణలు యివ్వబడ్డాయి.[1] ఆయన పరిచర్య కాలం మూడు సంవత్సరాలకంటె తక్కువైన యెడల యేసు జీవితపు పరిధిలో సంగతులన్నిటిని యిమడ్చడం కష్టమౌతుందనేది వాటిలో ఒకటి. యోహానుచే ప్రాస్తవించబడని మరొక పస్కా పండుగ ఉంటే ఉండవచ్చు – మరియు ఆయన పరిచర్య నాలుగు అంతకంటెను ఎక్కువ సంవత్సరాలు కావచ్చు కూడా.

ప్రభువు యొక్క వ్యక్తిగతమైన పరిచర్య కాలం ఖచ్చితంగా ఎంత అనేది ముఖ్యమైన విషయం కాదు. అది ముఖ్యమైయున్నట్టయితే, దేవుడు దానిని బయలుపరచి యుండేవాడే. లేఖనాలు చెప్పనప్పుడు "ప్రభువు పరిచర్య మూడున్నర సంవత్సరం" కొనసాగిందని రూఢిగా చెప్పకుండ సహాయపడడానికి మాత్రమే ఈ విషయం ప్రస్తావించబడింది. ఎ. టి. రాబర్ట్‌సన్ యిలా వ్రాశాడు: "మనం చెప్పగలిగిందంతా ఏమంటే – యేసు పరిచర్య (కనీసం) రెండున్నర సంవత్సరాల పొడవున, మూడున్నర సంవత్సరాలు అవకాశముండేలా కొనసాగింది."[2]

---

సూచనలు

[1]A. T. Robertson, *A Harmony of the Gospels for Students of the Life of Christ* (New York: Harper & Row, 1950), 269-70. [2]Ibid., 270.

# “పరలోక రాజ్యము”

“పరలోక రాజ్యము సమీపించియున్నది” అని బాప్తిస్మమిచ్చు యోహానును, ప్రభువైన యేసును ప్రకటించుతూ వచ్చారు (మత్తయి 3:2; 4:17; 10:7). మత్తయి, మార్కు, లూకా, యోహాను సువార్త రచనలలో “రాజ్యము” అనే పదం వందకంటె ఎక్కువసార్లు[1] కన్పిస్తుంది. ఆ నాలుగు రచనలలో అది ముఖ్యమైన చర్చనీయాంశమైయుంది.

“రాజ్యము” అని తర్జుమా చేయబడిన గ్రీకు పదం “సర్వాధిపత్యము, ఏలుబడి” అనే వాటిని తెలుపుతుంది. సువార్త రచనలలో, ప్రభువు ఏలుబడిచేసే పరిధిని అది ప్రాథమికంగా సూచిస్తుంది.

“రాజ్యము” అనే పదం క్రొత్త నిబంధన అంతటిలో కన్పిస్తుంది (రోమా 14:17; 1 కొరింథీ. 4:20), కాని క్రీస్తు ప్రభువు యొక్క వ్యక్తిగతమైన పరిచర్య కాలంలో ప్రాథమికంగా అది ఉపయోగించబడింది. శతాబ్దాల తరబడి, యూదులు రాజు (మెస్సీయా) కొరకు ఎదురుచూచారు. ఆయన వచ్చి రాజ్యము స్థాపించునని తలంచారు.

ఏదియెలాగున్నా, మెస్సీయా, రాజ్యమును గూర్చి యూదులకు తప్పు భావముండేది. భూ సంబంధమైన రాజకీయ సామ్రాజ్యమే వారి మనస్సులో ఉండేది. తన రాజ్యము “ఈ లోక సంబంధమైనది కాదు” అని ప్రభువు ప్రకటించాడు (యోహాను 18:36). ఆయన ఉపమానాల్లో అనేకాలు రాజ్యానికి సంబంధించినవే;[2] రాజ్యము యొక్క ఆత్మసంబంధమైన స్వభావాన్ని అవి తెలిపేవే!

సువార్త రచనలలో రాజ్యాన్ని సూచించడానికి పలుపదాలు వినియోగించబడ్డాయి. వాటిలో బహు సాధారణమైనది “దేవుని రాజ్యము” (మత్తయి 19:24; మార్కు 4:26) – 50 కంటె ఎక్కువ సార్లే ఈ ప్రయోగం ఉపయోగింపబడింది. మత్తయికి ప్రియమైన ప్రయోగం “పరలోక రాజ్యము” (మత్తయి 5:3, 10, 19) ఇతడు మాత్రమే ఈ ప్రయోగాన్ని 30 కంటె ఎక్కువ సార్లు ఉపయోగించాడు. ప్రభువు – “నా రాజ్యము” (లూకా 22:30; యోహాను 18:36) మరియు “నా తండ్రి రాజ్యము” (మత్తయి 26:29) వంటి పదాలను ప్రయోగించాడు. కొన్ని సార్లయితే, “రాజ్యము” అనే పదం మాత్రమే ఉపయోగించబడింది (మత్తయి 4:23; 13:19).

“దేవుని రాజ్యము”, “పరలోక రాజ్యము” అనేవాటి మధ్య వ్యత్యాసాన్ని చూపడానికి కొందరు ప్రయత్నిస్తారు. అట్టి ప్రయత్నాలు ఒప్పించేవిగా ఉండవు. వాటి భావాల్లో వ్యత్యాసం చూడ ప్రయత్నించడం అసహ్యంగాను, వ్యత్యాసమున్నట్టు చెప్పేది కృతిమమైనదిగాను ఉంది అని జాన్ కార్టర్ అన్నాడు[3] మత్తయి 19:23, 24లో ఆ ప్రయోగాలు పర్యాయ ప్రయోగాలుగా ఉపయోగించబడ్డాయి:

యేసు తన శిష్యులను చూచి – ధనవంతుడు పరలోక రాజ్యములో ప్రవేశించుట

దుర్లభమని మితో నిశ్చయముగా చెప్పుచున్నాను. ఇదిగాక ధనవంతుడు పరలోక రాజ్యములో ప్రవేశించుటకంటె సూదిబెజ్జములో ఒంటెదూరుట సులభమని మితో చెప్పుచున్నాననెను. (రెండవ చోట దేవుని రాజ్యమని NASBలో ఉంది).

ఎనిమిది సమాంతరపు లేఖన భాగాలలో, మత్తయి "పరలోకరాజ్యము" అని అంటే, సినాప్టిక్ సువార్తలలో మిగిలిన వారు "దేవుని రాజ్యము" అని అన్నారు. ఉదాహరణకు, మత్తయి 4:17ను మార్కు 1:14, 15తో పోల్చిచూడు.

క్రొత్త నిబంధనలో, "రాజ్యము" అనే పదం పలువిధాలుగా ఉపయోగింపబడింది.[4] ఎప్పుడైన ఒకసారి, అది పరలోకాన్ని సూచిస్తుంది (అపో. 14:22; 2 పేతురు 1:11). రాజుల రాజు యొక్క అధికారానికి యిష్టపూర్వకంగా లోబరచుకున్న వ్యక్తులను సూచించడానికి అది ఉపయోగింపబడింది. తమ హృదయాలలో ప్రభువును ఏలనిచ్చేవారు.[5]

పత్రికలలో, రాజ్యపౌరులు "సంఘముగా" పిలువబడ్డారు. "రాజ్యము" అనేది సువార్తల రచనల్లో కోరబడిన పదంగా ఉంది, కాని "సంఘము" పత్రికలలో కోరబడిన పదమైయుంది. "రాజ్యము," "సంఘము" అనేవి వేరైన ఆత్మసంబంధమగు సంస్థలను సూచించడం లేదు, కాని ఒకే సంస్థను సూచిస్తున్నాయి. మత్తయి 16:18, 19లో, ప్రభువు మాట్లాడినప్పుడు, "నా సంఘము" అని పిలిచాడు.

ప్రభువైన యేసు యొక్క మరణము, సమాధి, పునరుత్థానాల తరువాత వచ్చిన తొలి పెంతెకొస్తు దినాన క్రీస్తు రాజ్య సంఘము ఆరంభమయ్యింది (మార్కు 9:1; అపో. 1:6–8; 2:1–4)[6] ఆ సందర్భం తరువాత, రాజ్యసంఘము ఉనికిలో ఉన్నట్టు పలుకబడింది (అపో. 5:11; 8:1,3; కొలస్సీ 1:13; హెబ్రీ. 12:28; ప్రకటన 1:6).

రాజ్యము యింకను స్థాపింపబడలేదని కొందరు ఉపదేశిస్తారు. దాదాపు 2000 సంవత్సరముల క్రిందట, యోహాను మరియు యేసుక్రీస్తు, రాజ్యము "సమీపమై యున్నది" అని బోధించారు. (దాదాపు అది యిక్కడే ఉన్నదనే భావంతో). పైగా తన శ్రోతలు జీవించిన కాలంలోనే రాజ్యం వస్తుందని ప్రభువు తెలియజేశాడు (మార్కు 9:1). రాజ్యము యింకా భవిష్యత్తులో ఉన్నదని లేఖనాలు ఉపదేశించలేదు, కాని క్రీస్తు దేవుని యొద్దకు ఆరోహణుడై పోయినది మొదలు ఆయన ఏలుతున్నాడని అవి తెలుపుతున్నాయి (అపో. 2:29–36). నేడు పరలోకమునుండి తన రాజ్యాన్ని ఏలుబడి చేస్తున్నాడు. ఆయన రెండవ మారు ప్రత్యక్షమయ్యేవరకు ఆయన ఏలుతూ ఉండాలి (1 కొరింథీ. 15:24–27). అప్పుడు వచ్చి నమ్మకమైన తన వారిని ఆయన పరలోకం కొనిపోతాడు (యోహాను 14:1–3).

సంఘరాజ్యము స్థాపింపబడిన తరువాత (అపో. 2) "రాజ్యము" అనే పదం కంటె "సంఘము" అనే పదమే ఎక్కువగా వాడినా, ప్రభువు సంఘము రాజ్యమనే దృష్టినుండి అది తొలిగించబడలేదు. క్రీస్తు జీవితంలో మన స్టడీస్ కొనసాగించేకొలది, "రాజ్యము" అనే పదం కొరకు చూద్దాం. పరిశుద్ధమైన ప్రవర్తనతోను భక్తితోను నీవు ఏలాటి వ్యక్తివైయుండాలో ఆ పదం ఉపయోగింపబడిన లేఖనాలు తెలుపుతాయి.[7]

## సూచనలు

[1]ఒక్కో మూలాన్ని బట్టి ఖచ్చితమైన సంఖ్యలు మారుతూ ఉంటాయి. [2]"పరలోక రాజ్యము" పోలియున్నదంటూ, ఉపమానాలు ప్రారంభించబడతాయి (ఉదాహరణకు, మత్తయి 13:31, 33, 44, 45, 47, 52లను చూడు). [3]John Franklin Carter, *A Layman's Harmony of the Gospels* (Nashville: Broadman Press, 1961), 55. [4]ఉదాహరణకు, "రాజ్యము" అనే పదము ఏ రాజ్యాన్ని సూచించడానికైనా (మత్తయి 12:25), సాతాను రాజ్యము (మత్తయి 12:26); ఇశ్రాయేలు రాజ్యము (మత్తయి 8:12; పాత నిబంధన కాలములో ఇశ్రాయేలు దేవుని ప్రత్యేకమైన రాజ్యము), సాధారణంగా దేవుని రాజ్యానికి (మత్తయి 6:13). ఈ ప్రతివాటిలోను ప్రాథమికమైన అర్థం – "రాజ్యమంటే" "ఏలుబడి, పరిపాలన" అనియే. [5]"రాజ్యమనేది" పలు విధాలుగా ఉపయోగింపబడినందున, ఒక లేఖన భాగం యొక్క అర్థం తెలిసికొనేది ఎలా? సందర్భాన్ని చూడు. [6]రాజ్యముపై అధికమైన సమాచారం కొరకు – "రాజ్య / సంఘ స్థాపన," అనే పాఠాన్ని "కార్యగ్రంథం భాగం1లో" చూడు. [7]ఈ ప్రయోగం 2 పేతురు 3:11నుండి తేబడింది, "కార్యగ్రంథం భాగం 1ని" చూడు.

# దేవుని రాజ్య పౌరుడై

# ఉండుట ఎట్లు?

లోకం కొరకైన దేవుని చిత్తానికి తమను తాము లోబరచుకొన్నవారిపై దేవుని ఆత్మ సంబంధమైన ఏలుబడిని సూచించడానికి "రాజ్యము" అనే పదం ప్రవచన రూపంగా వినియోగించబడింది. అది ఏలుబడికిని సూచిస్తుంది. జీవితంపై అది దేవుని ఆత్మ సంబంధమైన ప్రభుత్వం, మరియు పరిధి ఏదంటే – దేవుని పరిపాలన ఎక్కడ విదితమైయుంటుందో అదియే ఆ పరిధియై ఉంటుంది. "సంఘము" అనే పదంలో క్రీస్తు యొక్క రాజ్యపు ఏలుబడి చేర్చబడింది. క్రీస్తు చిత్తానికి ఒకడు లోబరచుకొనగా, అతడు క్రీస్తు శరీరమైన సంఘములోనికి తేబడతాడు. సంఘమునకు శిరస్సైయున్న యేసుక్రీస్తుకు అతడు లోబడి జీవిస్తుండగా, అతడు భూమిమీదనున్న దేవుని రాజ్యములో భాగమైయుంటాడు. ఈ విధంగా, మత్తయి 16:18, 19లో ప్రభువు సూచించినట్టు "దేవుని రాజ్యము" మరియు "క్రీస్తు సంఘము" అనేవి పర్యాయ పదాలుగా వ్యక్తపరచబడినవే.

రాజు యొక్క చిత్తానికి నీ చిత్తం లోబరచుకొనడంవలన నీవు దేవుని రాజ్య పౌరుడవు కావచ్చు. ప్రభువు యిలా తెలిపాడు: "–ప్రభువా, ప్రభువా, అని నన్ను పిలుచు ప్రతివాడును పరలోకరాజ్యములో ప్రవేశింపడుగాని పరలోకమందున్న నా తండ్రి చిత్తప్రకారము చేయువాడే ప్రవేశించును" (మత్తయి 7:21). పౌరత్వం యొక్క షరత్తులను ఏ నరుడును శాసించలేడు; ప్రభువునకు మాత్రమే ఆ హక్కు ఉంది. మరల ఆయన యిలా అన్నాడు: "–ఒకడు క్రొత్తగా జన్మించితేనే కాని అతడు దేవుని రాజ్యమును చూడలేడని నీతో నిశ్చయముగా చెప్పుచున్నాననెను" (యోహాను 3:3). ఆ వాక్య సత్యానికి మనం లోబడినప్పుడు, దేవుని వాక్యము ద్వారా మనం "క్రొత్తగా జన్మిస్తామని" అపొస్తలుడైన పేతురు నొక్కి చెప్పాడు (1 పేతురు 1:22, 23).

ఆత్మచే ప్రేరేపింపబడిన వాక్యము (2 పేతురు 1:21), యేసునందు విశ్వాసముంచి, మన పాపముల విషయమై మారుమనస్సు పొంది, మన విశ్వాసాన్ని ఒప్పుకొని, అప్పుడు బాప్తిస్మం పొందాలని ఆజ్ఞాపించింది (నీట ముంచబడాలి) (యోహాను 3:16; లూకా 13:3; మత్తయి 10:32; మార్కు 16:16). "నీటిమూలముగాను ఆత్మమూలముగాను జన్మిస్తాం (యోహాను 3:5)." రాజు యొక్క ఆజ్ఞలను వెంబడించినప్పుడు అంధకార సంబంధమైన అధికారంలోనుండి విడిపింపబడినవారమై తన కుమారుని యొక్క రాజ్య నివాసులంగా చేయబడతాం (కొలస్సీ. 1:13).

దేవుని రాజ్య పౌరులుగా, మన జీవితాలు మార్పు పొందుతాయి. లోకపు జనులు చూచినట్టు మనమికమీదట లోకాన్ని చూడం. మనం "లోకంలో ఉన్నా," "లోక

సంబంధులు కాకుండ" ఉంటాం (యోహాను 17:11, 14). ఈ లోకానికి చెందినవారు మాత్రమే, వారి ఆస్తులను గూర్చి, వారి ప్రస్తుత భవిష్యత్ లోక విషయాలను గూర్చి విచారిస్తారు. క్రైస్తవులు ఈ లోకానికి చెందినవారు కారు. మనం ఆత్మ సంబంధమైన రాజ్యానికి చెందినవారమేగాని ఈ భౌతిక లోకానికి చెందినవారం కాదు. మన సమర్పణ, గురి – ఆత్మ సంబంధమైనదే గాని, లౌకికమైనది కాదు. మనం రాజులకు పరిచర్య చేసినా, ఆకలిగొన్నవారికి ఆహారం పెట్టినా, నివసించడానికి లోకాన్ని యోగ్యమైన స్థలంగా తీర్చిదిద్దినా, మన హృదయపు నిజమైన వాంఛ నిత్యత్వానికి సంబంధించింది. మనం సంధించే ప్రతి వ్యక్తి రక్షింపబడాలనే ఆత్మ సంబంధమైన అవసరతలు తీర్చడానికి మనం పూనుకుంటాం. ఆత్మ సంబంధమైన గురి కలిగి జీవిస్తాం – లోక సంబంధమైనవి కావు. ఈ లోకపు జనులు అమ్ముతూ, కొంటూ ఉంటారు; క్రైస్తవులైతే నూతన ఆత్మలను వెదుకుతారు. నిత్యత్వపు అద్దం ద్వారా మనం చూచినప్పుడు, ఈ జీవిత కాలపు సంగతులు విలువలేనివిగా కన్పిస్తాయి.

నీవు దేవుని రాజ్య పౌరుడవా? రాజ్యపు పౌరుడుగా నీవు జీవిస్తున్నావా?

# క్రొత్త జన్మ

"కొందరు ఒకసారి జన్మించి రెండుసార్లు చస్తారు. ఇతరులు రెండు మార్లు జన్మించి ఒకసారి చస్తారు." యోహాను 3:1-9లో యేసు, నీకొదేముల సంభాషణలో ఈ సమస్య తొలిగించబడుతుంది. అక్కడ ప్రభువు "క్రొత్త జన్మను" గూర్చి మాట్లాడాడు.

మనం క్రొత్తగా జన్మించాలని యేసు చెప్పినప్పుడు, ఆయన సంకేతంగా పలికారు. తరువాత కాలంలో ప్రభువు తన శిష్యులతో యిలా అన్నారు: "ఈ సంగతులు గూఢార్థముగా మితో మాటలాడక తండ్రిని గూర్చి మీకు స్పష్టముగా తెలియజెప్పు గడియ వచ్చుచున్నది." (యోహాను 16:25). క్రొత్త నిబంధనలో రక్షణ షరత్తులను క్రీస్తు ప్రభువు చేర్చినప్పుడు, "తిరిగి జన్మించాలని" ఆయన చెప్పలేదు. కాని ఆయన తేటగా మాట్లాడాడు: "నమ్మి బాప్తిస్మము పొందినవాడు రక్షింపబడును" (మార్కు 16:16; మత్తయి 28:19). తొలి సువార్త ప్రసంగాన్ని చేయ పేతురును పరిశుద్ధాత్మ ప్రేరేపించినప్పుడు, "క్రొత్తగా జన్మించాలని" అపొస్తలుడు ప్రజలకు చెప్పలేదు. అతడు కూడా తేటగానే మాట్లాడాడు: "మీరు మారుమనస్సుపొంది, పాపక్షమాపణ నిమిత్తము ప్రతివాడును యేసు క్రీస్తు నామమున బాప్తిస్మము పొందుడి" (అపొ. 2:38). జనులు పేతురు మాటలను విని విధేయులైనప్పుడు (అపొ. 2:41), వారు తిరిగి జన్మించారా? అవును తరువాత ఆ అపొస్తలుడు యిలా వ్రాశాడు: "మీరు సత్యమునకు విధేయులవుటచేత మీ మనస్సులను (ఆత్మలను) పవిత్రపరచుకొనిన వారైయుండి ... మీరు క్షయబీజమునుండి కాక, శాశ్వతమగు జీవముగల దేవుని వాక్యమూలముగా అక్షయబీజము నుండి పుట్టింపబడినవారు" (1 పేతురు 1:22, 23). విశ్వాసము విధేయతద్వారా క్రైస్తవులవ్వడం అనేది "తిరిగి జన్మించడం" అనేదాన్ని మరో విధంగా మాట్లాడడమౌతుంది.

అది మరో విధంగా క్రైస్తవులం అవ్వడం అని పిలువబడడమేనంటూ, "క్రొత్తగా జన్మించాలనే" క్రీస్తుయొక్క ఆజ్ఞను కొట్టివేయడం కాదు. దేవుని బిడ్డగా అయ్యేవాని జీవితంలో జరిగే ఉద్రేకం కలిగించే మార్పును క్రొత్త జన్మయొక్క ఉదాహరణ నొక్కి చెప్తుతుంది. ఈ మార్పు మొదటి యోహాను పత్రికలో నొక్కి చెప్పబడింది. "దేవుని మూలముగా పుట్టినవాడు" నీతిని జరిగిస్తూంటాడు (1 యోహాను 2:29), పాపజీవిత విధానాన్ని వదలి తిరుగుతాడు (3:9, 10), సహోదరులను ప్రేమిస్తాడు (4:7), ప్రభువైన యేసునందు వీడని విశ్వాసం కలిగియుంటాడు (5:1-5). ఈ గుణలక్షణములవైపు చూచుకొంటూ, "నేను నిజంగానే 'క్రొత్తగా జన్మించానా'?" అని అడుగుకొనడంలో విలువ ఉండవచ్చు.

ఈ వ్యాసానికి ముందు ప్రతిపాదించబడిన సమస్య వద్దకు తిరిగివద్దాం: "కొందరు ఒక్క సారి జన్మించి రెండు సార్లు చస్తారు." ఈ ప్రజలు భౌతికంగా జన్మించినవారేగాని, ఆత్మ సంబంధంగా వారు ఎన్నడును తిరిగి జన్మించలేదు. ఈ విధంగా, వారి భౌతిక

మరణం తరువాత, దుఃఖకరంగా, నరకంలో రెండవ మరణం అని భావిస్తారు (ప్రకటన 20:14; 21:8). "ఇతరులు రెండు సార్లు జన్మించి ఒక్క సారి మృతిపొందుతారు." క్రైస్తవులవ్వడంతో వారు తిరిగి జన్మించారు. వారు మరణం వరకు నమ్మకంగా నిలిచియున్నట్టయితే, (ప్రకటన 2:10), వారు "రెండవ మరణమువలన ఏ హానియు పొందరు" (11 వ.). నీవు "క్రొత్తగా జన్మించావా లేక తిరిగి జన్మించావా"?

ట్రూత్ ఫర్ టుడే వర్ల్డ్ మిషన్ స్కూలువారు పొందిన క్రైస్తవుల ఔదార్యంవలన బైబిలు స్టడీ మెటీరియల్‌ను ఉచితంగా యివ్వగలుగుతుంది. మా వద్ద ఉన్న అడ్రస్సు పట్టికను సంపూర్తి చేయటానికి సహాయపడేటట్లు ఈ క్రింది వివరాలను ఇవ్వమని కోరుతున్నాం.

మీ వివరాలు సరిగ్గా ఉన్నట్లు దృఢపరుస్తూ, మీ పఠనానికి ఈ స్టడీ మెటీరియల్స్ సహాయపడుతున్నట్లు మేము తెలుసుకోగోరుతున్నాం, గనుక దయచేసి కనీసం సంవత్సరానికి ఒక్కసారైనా మాకు వ్రాయండి. ప్రభువు పనిలో దేవుడు మిమ్మును దీవించును గాక.

ఒక దానికి గుర్తు పెట్టండి: ❐ పురుషుడు ❐ స్త్రీ

పేరు:______________________________

పూర్తి చిరుమానా: (పెద్ద అక్షరాలలో ఆంగ్లములో వ్రాయండి)

______________________________

______________________________

______________________________

క్రొత్త అడ్రస్సు: (మీ చిరునామాలో మార్పు ఉన్నయెడల క్రొత్త/పాత అడ్రస్సులను మాకు వ్రాయండి.)

______________________________

______________________________

______________________________

ఇమెయిల్ అడ్రస్సు: ______________________________

ఏ సంఘముతో ఉన్నావ్?______________________________

కూడే స్థలమెక్కడ?______________________________

సువార్తికుని పేరు:______________________________

నీవు ఉన్న స్థానిక సంఘములో నీ పాత్ర ఏమైయుంది (నీకు వర్తించే దానికి గుర్తు పెట్టు):

❐ సువార్తికుడను ❐ సభ్యుడను ❐ బైబిలు ఉపదేశకుడను ❐ సభ్యుడను కాను

ట్రూత్ ఫర్ టుడే వర్ల్డ్ మిషన్ స్కూలునుండి ఇప్పుడు క్రమంగా పుస్తకాలను పొందుచున్నావా (ఒక దానికి గుర్తు పెట్టు):

❐ లేదు

❐ అవును, నా చిరునామాకి నేరుగా పంపబడింది

❐ అవును, ______________________________ వారిచే నాకు ఇవ్వబడింది

ఏ భాషలో రచనలు పొందకోరుతావ్ (ఒక దానికి మాత్రమే గుర్తు పెట్టు):

❐ తెలుగు ❐ తమిళు ❐ హిందీ ❐ ఇంగ్లీషు

నీవు పొందుచున్న రచనలను ఏ విధంగా ఉపయోగిస్తున్నావ్/ఉపయోగిస్తావ్?______________

______________________________

ఈ రచనలను వేరే ఎవరైనా క్రమంగా పొందగోరినచో ఈ ప్రతిని నకలు చేసి వారికి ఇవ్వండి. ఈ ప్రతిని పూరించి మా చిరునామాకు పంపండి: Truth for Today, Post Bag No: 5311, Shivajinagar, Bangalore - 560-001.